# వరలక్ష్మి

రచన :
'వాసంతి'

ఆ రోజు ఆదివారం.

వీధిలో చాలమంది పిల్లలు ఆడుకొంటున్నారు. ఎదురుగావున్న ఇరానీ రెస్టారెంటులో సర్వర్ల కేకలు నాగది వరకూ వినిపిస్తున్నాయ్ ఇక వ్రాయ బుద్ధి పుట్టలేదు. చదవడం మొదలు పెట్టాను.

అలవాటు ప్రకారం వీధిలోకి చూశాను అప్రయత్నంగా 'వరలక్ష్మి' అనే నాలుగక్షరాలు నా నోటి నుండి వెలువడినాయ్. ఒక్క వరలక్ష్మి కాదు, ఆమె సహపాఠకులు కాబోలు మరో ముగ్గురమ్మాయిలుకూడా వున్నారు. నేను లోపలికి రమ్మని ఆహ్వానించాను. నా ఆహ్వానాన్ని పూర్తిగా అందుకోకుండానే—

'రండే... మరేం పరవాలేదు. ఈయన... మాఅన్నయ్యండే పేరు. అంబరం, కలంపేరు 'కనకాంబరం' అని తక్కిన ముగ్గురమ్మాయిలకు పరిచయం చేసింది వరలక్ష్మి.

వారి నమస్కారాలందుకొని ముగ్గురికీ కలిపి ప్రతి నమస్కారం చేశాను.

అందరూ లోపలికొచ్చి కూర్చున్నారు.

నిజం చెప్పాలంటే ఆ నలుగురమ్మాయిల మధ్య మాట్లాడ్డానికి నాకు కొంచెం సిగ్గుగానే వుంది.

'నీకథ చదివారన్నయ్యా..., నీవు యిక్కడే వుంటున్నావని చెప్తే... అయితే ఆయన్ను చూద్దాం పదమని నన్నిక్కడికి లాక్కొచ్చారు.'

ఎంతకైనా వీళ్ళు గడుగ్గాయిల్లాగే కనిపించారు. నేవ్రాసిన ప్రతికథా వరలక్ష్మి చదివేది, కొన్నిటికి 'ఫెయిర్' కాపీలను కూడా వ్రాస్తుండేది. ఆమె చదివిన ప్రతికథా స్కూలుకు తీసుకుపోయి 'ఫ్రెండ్స్'కి - చూపిస్తుండేదట. ఒక్కోసారి ఆ కథలమీద వారి అభిప్రాయాన్నిగూర్చి నాతో చెప్తుండేది. ఆ వరలక్ష్మిని గురించి యిక్కడ కొంచెం చెప్పవలసి వుంటుంది.

ఆమె నాకు స్వతహాగా చెల్లెలు కాకపోయినా, దూరపు చుట్టంగా చెల్లెలుగానే పిలుస్తాను. వరలక్ష్మి కూడా నన్ను 'అన్నయ్యా' అంటూ చాలా ప్రేమించేది. లక్ష్మీ ఆమె పిలుపుపేరు.

ఆ ముగ్గురమ్మాయిలు ఏకథ చదివారా అని ఆలోచిస్తూ కూర్చున్నాను.

'చూడన్నయ్యా... ఈమె... ఆ కథను ఐదుమార్లు చదివిందట' అని ఒకమ్మాయి నుద్దేశించి చెప్పింది లక్ష్మి.

ఇది క్రొత్త కాకపోయినా, నాకథను చదివి మెచ్చుకొని నన్ను చూడ్డానికి కుతూహల పడ్డవారిని చూస్తే... అందులో ఆడవాళ్ళు, కొంత గర్వంకూడా కల్గింది. వారిముందు హుందాగా ప్రవర్తించాలనుకొని చిరునవ్వుతో ఆమెవైపు చూశాను.

'హబ్బ...' ఎంత అందంగావుంది? అనుకున్నా. గుండెలదుముకున్నానేమో కూడా.

'ఈమె పేరు నిర్మల. వీళ్ళని పరిచయం చేయడమే మరచిపోయాను. ఈమె లలిత, ఈమె ఇందిర అంటూ తక్కిన యిద్దర్నీ పరిచయం చేసింది.

ఆ ముగ్గురమ్మాయిలు చిరునవ్వుతో చూశారు. ఎందుకో 'ముగురాడువారుగూడిన...' అనే పద్యం జ్ఞాపకమొచ్చింది.

నిర్మల తన పుస్తకాన్ని తెరచి అందులో దాచిన నాకథ పడిన పత్రికను తిరిగి యిచ్చేస్తూ...

'చాల బాగుందండి...' (రచయితగా) మిమ్మల్ని చూస్తుంటే నాకెంతో సంతోషంగావుంది.'

అంటూ తన దగ్గరున్న పత్రిక నాచేతిలో పెట్టింది. కోకిలకంఠంనుంచి వినవచ్చిన మృదుమధుర సంగీతమా అది? అనుకున్నాను. ఆడవారి కంఠంలో యింత మాధుర్యాన్నిచ్చిన భగవంతుని అభినందించకుండా వుండలేకపోయాను.

వారితో మాటలు కలిపేందుకు ధైర్యంచేశాను.

'మీరు వచ్చేరేగాని మీకెలాటి ఆతిథ్యాన్ని యివ్వలేనేమో క్షమించండి.' అన్నాను,

'ఆం... అందుకే తొందరగా పెళ్ళిచేసుకొని వదిన్ను తీసుకొచ్చినట్టయితే మాలాటి వాళ్ళందరికీ ఎంతో చక్కగా ఆతిథ్య మివ్వొచ్చని చెప్పాను.' అంది వరలక్ష్మి.

ఆమెతోపాటు అందరూ శృతికలిపి గట్టిగా నవ్వేశారు. వేయి కోకిల కంఠాలు ఒక్కుమ్మడిగా ధ్వనించినట్టు. చెప్పొద్దూ, అప్పటిలో చాల సిగ్గుపడిపోయాను.

తర్వాత వరలక్ష్మి లేచి నే వ్రాసిన కథలూ, కాగితాలు, పత్రికలూ ఒకటేమిటి సమస్తమూ వారిముందర పారేసింది. ముగ్గురమ్మాయిలూ వాటిని తిరగేయడంలో మునిగిపోయారు.

నాకళ్ళు వద్దన్నా నిర్మలనే కేంద్రీకరించి చూస్తున్నాయ్. ఆమె అందం తరచి చూసేందుకు నాకున్న యీ రెండు చిన్నకళ్ళు సరిపోతవా అనిపించింది.

(తరువాయి 23వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

పొడవైన కనుబొమలు, నవ్వితే చొట్టలు పడే ఆ బుగ్గలు చుబుకం, అందమైన ముక్కు — ఆమే చాయకు ఎంతగానో తగివున్నాయ్. నే నామెను అలానే చూస్తుండిపోయాను ఎంతో ఆకర్షణీయమైన విగ్రహ మడవంతో, చూపు మరల్చుకోడానికి శక్తి కాకుండా వుంది.

'అన్నయ్యా...!' అంది వరలక్ష్మి గట్టిగానే.

ఉలిక్కిపడ్డాను. ఆపిల్ల నన్ను పసిగట్టేసింది అనుకున్నా.

'ఉండు నీ పని చెప్తాను' అని నిర్మలవైపు తిరిగింది. నాగుండెలు జారుకున్నాయ్.

'మంచి మర్యాదే చేస్తున్నావులే. ఏదో రచయితవని, మా అన్నయ్యని వీళ్ళకు చూపించుదామని తీసుకొస్తే నువు చేసే మర్యాదిదేనా?...' భావగర్భితంగా మందలించిది లక్ష్మి.

ఎలాగైనా సర్ది సమాధాన మీయాలనుకున్నా. ఆమె చూపులో నాకు ఎక్కడలేని ధైర్యం వచ్చింది వెంటనే-

'ఇదిగో లక్ష్మి కాఫీ కార్డరిస్తున్నా చూడు.' అంటూ బ్రతుకుజీవుడా అని బయటపడాను.

లోపల, వాళ్ళంతా ఒకటే నవ్వు ఎందుకు నవ్వుతున్నారో అర్థం కాలేదు. ఒకవేళ నన్నో 'ఫూల్' గా కట్టి పారేశారేమోనని కూడా అనుకున్నాను.

రెస్టారెంటుకు పోయి, కాఫీకి ఆర్డరిచ్చి కొన్ని మంచి రకం బిస్కట్లుకొని, కొంచెం ధైర్యంకూడా కొని తెచ్చుకుని రూముకు చేరుకున్నాను. లోనికిపోయి వారందరికీ అందేలా బిస్కట్లుంచాను.

'ఎందుకండీ యివన్నీ... మేమేదో- మిమ్మల్ని చూద్దామని వచ్చాం. ఇవన్నీ తినిపిస్తారంటే రాకపోదుము.' వారందరిలోనూ మాట్లాడేది నిర్మలేనా- అనుకున్నాను.

'ఇదేమంత పెద్ద భాగ్యం కాదులెండి తీసుకోండి' అన్నా ఉత్సాహంగా.

'ఈమె ఎప్పుడూ అంతేలే... వద్దు వద్దుంటూనే తింటుంటుంది.' వరలక్ష్మి వాక్యం.

'పోవే నీవు బొత్తిగానే...' అంటూ వరలక్ష్మిని అనునయించింది నిర్మల. కొంచెం తీక్షణంగానే చూసింది,

ఆరూపు రేఖల్లో.

హబ్బ... ఎంతబాగుందని మరోసారనుకున్నాను.

సర్వర్ కాఫీ తీసుకొచ్చి యిచ్చాడు. అందరం కాఫీ త్రాగాము. తర్వాత ఇందిర అనే అమ్మాయి ఏవో కథ చదివిందికాబోలు! దాన్ని విమర్శించడం మొదలుపెట్టింది. వేరువేరు మన స్తత్వాలనుకొంటూ ఆమెను సమర్థించేసరికి మొత్తంమీద బాగున్నదంటూ చివరికిఒప్పుకుంది.

కొంతసేపయింతర్వాత అందరూ సెలవుతీసుకొని బయలుదేరారు.

'అన్నయ్యా, మాయింటికెప్పుడొస్తావ్?' అని అడిగింది వరలక్ష్మి.

'వచ్చే ఆదివారం సాయంత్రం ఆరుగంటలకల్లా వస్తానని అమ్మతో చెప్పు' అంటూ ఆమెను, వారిని సాగనంపాను.

'తప్పకుండా రావాలిసుమా' అంటూ లక్ష్మి అందరిలోనూ కలిసిపోయింది. నేను గుమ్మంలోనే నిలబడి వారివైపే చూస్తుండి పోయాను.

నిర్మల విచిత్రంగా నా మనసులో చిత్రమై తిష్ఠవేసింది. ఎంత బాగా నడుస్తుంది? అనుకున్నా. కొంత దూరం వెళ్ళాక వెనుదిగిరి చూసిన వారిలో నిర్మల ఒకటే. అంతలో కొంత ధైర్యమొచ్చింది.

ఆరాత్రి నిర్మల స్వరూపాన్ని తలచుకుంటూ మధురమైన కలగంటూ నిద్రపోయాను.

వారం రోజులు గిర్రున తిరిగిపోయినయ్. ఆదివారం వచ్చేసింది. ఒక కథ పూర్తిచేసి మరోకథకు మాతృక ఏమిటా అని ఆలోచిస్తున్నాను. అందర్నీ వూహించుకుంటూ చివరికి నిర్మలదాకా వచ్చి ఆగిపోయాను.

'నిర్మల' అని నోట్లోనేకాకుండా పైకికూడా వుచ్ఛరించాను. ఒకమారుకాదు పదిమార్లు.

గత ఆదివారం జ్ఞాపకమొచ్చింది. అంత మంచి సమయాన్ని వృధాచేస్తూ, యాంత్రికంగా - అలానే మూగిగా వుండిపోయానేమిటా అనుకున్నాను. వాళ్ళేమనుకొని వుంటారో? బహుశా కాలానికి తగని అనాగరికుడు అనుకుంటారేమో! నా నిర్మల (అప్పుడే నా ఆలోచనల్లో నిర్మల నాదైపోయింది) కూడా అలానే వూహించుకొనుంటే నా ప్రేమ ..?? ఆలోచన ప్రేమ దగ్గరకు రాగానే ఠక్కున ఆగిపోయింది ఆలోచనే ఆలోచించడం మొదలుపెట్టింది. తాను నిర్మలను ప్రేమిస్తున్నాడా? అని ప్రశ్నించింది. అవును. అని సమాధానమొచ్చింది.

'అయితే నేను నిర్మల్ని ప్రేమిస్తున్నానన్నమాట' ఈ మాటలు నాకు తెలియకుండానే పైకి అనేశాను.

గడియారం అరగంట కొట్టడంతో ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పడింది. వరలక్ష్మివాళ్ళ యింటికి వెళ్ళాలని అప్పుడు గుర్తుకొచ్చింది. వెంటనే బయలుదేరి వెళ్ళాను. గుమ్మంలో అడుగుపెట్టగానే—

‘చూశావా అన్నయ్యా వీళ్ళేంచేశారో...? నేను నిర్మల యింటికి వెళ్ళేసరికి నాతో చెప్పకుండా యింట్లో వాళ్ళందరూ సినిమాకి వుడాయించేశారు. పోనీలే... మనమలా బీచ్ కి పోయొద్దాం.’ అంది వరలక్ష్మి.

‘మరి...యివ్వాళ నే వస్తానని చెప్పలేదూ...?’

‘చెప్పాను. ఏమిటో అన్నయ్యా వీళ్ళెప్పుడూ యింతే.’

అదే సమయానికి ‘నమస్కారమండి...’ అంటూ లోనుండి నిర్మల ప్రవేశించింది.

ప్రతి నమస్కారం చేశాను వులిక్కిపడుతూ. ఇప్పటివరకూ నేనాలోచించిన నిర్మల ఎదురుగా ప్రత్యక్షమవడంతో ఎంతో ఆనందమైంది. నిర్మలకూడా బీచ్ కి వస్తుందని, అక్కడ ఆమెతో ఫ్రీగా అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చని సంతోషించాను.

‘పోనీలే లక్ష్మి...మనం బీచ్ కి పోదాం.’ అన్నాను. కృతనిశ్చయంతో.

‘నీవు రావుకదే నిర్మలా, యింటికిపో. నేనూ అన్నయ్యా కలిసి వెళ్ళొస్తాం’ అంది లక్ష్మి.

ఆ మాటలు నాకు శూలాలులాటివి. దెబ్బతిన్నవానిలా దిగాలు పడపోయాను. ఉత్సాహమంతా నశించిపోయింది. నాస్థితిని వాళ్ళిద్దరూ పసిగట్టేసి వుంటారు కూడా. నేనా పరిస్థితో వుండగా వరలక్ష్మి గట్టిగా నవ్వేశింది. ఏమిటీపిల్ల? ఇంత చిలిపిగా వుంటుంది? అనుకున్నాను.

‘ఇదేవిం... టే..., బీచ్ కి పోదామని తీసుకొచ్చావ్. ఇప్పుదేమో యింటికిపొమ్మంటావ్...?’ నిర్మల మాటలో నాకు చాలా ఆశ్చర్యమైపోయింది, నిర్మలవైపు, వరలక్ష్మివైపు చూస్తుండి పోయాను.

మళ్ళీ గట్టిగా నవ్వేసింది లక్ష్మి.

‘నేనో ఎక్స్పెరిమెంటు చేశాను లేవే. అందులో నేనే నెగ్గానులే మా అన్నయ్యంటే సామాన్యుడనుకుంటున్నావేమో, దేవాంతకుడు తెలుసా? రా పోదాం’ అంటూ తలుపు తాళం వేసింది.

ముగ్గురం కలసి ఇసుక తిన్నెలమీద కూర్చుని సముద్రంనుంచి వచ్చే మంద మారుతాన్నాస్వాదిస్తూ ఆనంద పరవశం పొందుతున్నాం. వరలక్ష్మి ఏమేమో వాగేస్తోంది వాళ్ళ స్కూలుగురించి పిల్లల్ని గురించి, వాళ్ళ అమ్మనాన్నల గురించీ...ఇంకా యింకా...; ఆమెకు పూర్తగా నేనోమాట, నిర్మలో మాట అందిస్తున్నాం.

హఠాత్తుగా నా గుండెల్లో రాయి పడేలా ఒకమాట వేసింది లక్ష్మి.

ఏమే నిర్మలా నీకేదో సంబంధంచూస్తున్నారటగా?

మొదట మళ్ళీ నన్ను పరీక్షించేందుకే యీ ప్రశ్న వేసిందనుకున్నాను. కాని, యింకా పొడిగించిన సంభాషణ మీద నిజమేనని దృఢమైంది. మనసు నీరసించింది, చివరకు ఏంచేస్తుంది నిర్మల? ఏమౌతుంది నా ప్రణయ గాథ?

ఆ సమయంలో నిర్మల ముఖాన్ని చూడాలని ప్రయత్నించాను. ఆమెలో విచార ఛాయలు లేకపోలేదు. వరలక్ష్మి మాట్లాడ్డం ఆపివేయడంతో నావైపు చూసింది నిర్మల. ఇద్దరం ఒకరి కళ్ళలోకి మరొకళ్ళం చూస్తుండడంతో ప్రక్కన వరలక్ష్మి వున్నట్టుకూడా తెలియలేదు.

‘ఏమేనిర్మలా, ఏమంటావ్...??’ అని నిర్మల లక్ష్మి కదిపే వరకూ మెలకువరాలేదు. నిర్మల మాట్లాడలేదు. విషాదమైన నిర్మల ముఖంలోకే చూస్తోంది లక్ష్మి ఆశ్చర్యంగా.

‘లక్ష్మి..., యిక నా గురించి మాట్లాడకే.’ అంది నిర్మల.

నాకు వాళ్ళ సంభాషణ ఏమీ అర్థంకాలేదు. కాని నిర్మల ఎందుకో బాధపడుతున్నట్టు మాత్రం గహించుకున్నాను.

‘ఏమే నిర్మల పెళ్ళి మాట చెప్పేప్పటికే అమాంతం మారిపోయావ్, కొంపతీసి ఎవర్నీ - ప్రేమించడం లేదు కదా!’

లక్ష్మి మాటల్తో నిర్మల తలపైకెత్తి చూసింది. ఆమె కను కొలకుల్లో నీళ్ళను చూశాను.

అంత వుత్సాహంగా వున్న లక్ష్మికూడా నిర్మల కళ్ళలో నీళ్ళు చూసి మరేం మాట్లాడలేదు.

‘నీకు బాధకల్గితే మన్నించవే నిర్మలా’

అంత కొంటెగా మాట్లాడే లక్ష్మి మన్నించమనేసరికి నాకు చాలాచిత్రమైంది. నేనా సమయంలో ఏంచేయాలో బోధపడలేదు.

‘అబ్బా, నీకెలా మాట్లాడాలో తెలియదే. నేను యింటికి వెళ్ళిపోతున్నా వస్తారా?’

‘ఏవిఁటా తొందర? ఇప్పుడేగా వచ్చింది, అప్పుడే యింటికి పోదామంటావేమిటి? కూర్చో పోదాంలే.’

‘అదికాదే, నా మనసేం బాగాలేదు. నేనేంమాట్లాడేది నాకే తెలియడంలేదు. రావే పోదాం.’

‘అవును మరి, ఎలా బాగుంటుంది? ఇక తప్పేలాలేదులే అన్నయ్యా... రాణీగారితో నే అందరూనూ.’

‘ఆదేవిఁటే అలా అంటావ్? నేను రాణీని మీరు నా వెంట వచ్చేరూనా...?’

‘సరేలే, నీతో యిప్పుడేం మాట్లాడినా తప్పుగానే వుంటుంది. నడు, ఇంటికిపోదాం’

అందరు బయలుదేరి లక్ష్మి యింటికి చేరుకున్నాం. అంతవరకూ నేనేమీ మాట్లాడలేదు. మంత్ర ముగ్ధునిలా వాళ్ళవెంటే నడిచాను.

అప్పటికే చాల ప్రొద్దుపోవడంతో లక్ష్మి యింట్లో వాళ్ళందరూ పిక్చరుకు పోయొచ్చారు కూడాను.

నేను అందరి దగ్గరా సెలవుతీసుకుని రూము ముఖం పట్టేసరికి—

'చూడన్నయ్యా, చాల లేటైమైంది. దారిలో ఎవరైనా ఎత్తుకుపోయారు, పోతూ పోతూ నిర్మల్ని వాళ్ళింటి దగ్గర విడిచి మరీపో.' అంటూ లక్ష్మి నా వైపు, నిర్మల వైపు ఓరగా చూసింది.

నా ముఖంలో చిరునవ్వు కనిపించినా, నీర్మల ముఖం మాత్రం కొంచెం కోపాన్నే సూచించింది.

నిర్మల నేనూ తప్ప మరెవ్వరూ తోడు లేకపోవడంతో నాకు చాలా ధైర్యమొచ్చింది ఆమెతో మాట్లాడేందుకు. మొదట ఎలా మొదలుపెట్టాలో తెలియక లక్ష్మి వైకరి క్రిటిసైజ్ చేయడంతో ప్రారంభించి, చివరకు ఆమె 'చాల మంచిది'గా పూర్తిచేశాను. నిర్మల కూడ నే చెప్పిందాని కలిగీకరించింది. మధ్య మధ్య నావైపు తదేక దీక్షతో చూస్తుండేది. అప్పుడుమాత్రం, గుండె దడదడా కొట్టుకొని మళ్ళీ యథాస్థానానికివచ్చేది. నేను మాట్లాడ్డం పూర్తి చేశాను. ఆమె చూచిన చూపుల్తో చెప్పబోయేదికూడా తోచలేదు. అలానే ఆమె ముఖంలోకి చూశాను. చిత్రం, నిర్మలకూడా నాలానే నాకండ్లలోకే గుచ్చి గుచ్చిచూస్తోంది.

శరీరమంతా గగుర్పొడిచింది. హృదయం ఏలనో సంబరపడిపోతోంది. మనసు దేనినో పురికొల్పుతోంది. ఆ సమయంలోనే నిర్మల నాచేతిని గట్టిగా పట్టుకొంది. నాకు చాలా ధైర్యమొచ్చేసింది, 'నిర్మల నాది' అని లోలోపల నిశ్చయించుకున్నాను.

'నిర్మాలా!' అని గొంతునుండి విడివడని మాటల్తో సంబోధించి తిరిగి ఆమె వ్రేళ్ళలోకి నా వ్రేళ్లు పోనిచ్చి గట్టిగా బంధించాను. అవును నే ననుభవించిన ఆ సుఖం మరి జన్మలో పొందలేనేమో! ఛ..., పొందకపోవడమేమిటి? నిర్మల నాకు లభించినపుడు లోకంలోని సుఖాలు ఆనందాలు అన్నీ నావే.

అలా ఎంతవరకు వచ్చేశామో తెలియదు. తీరుగా నా రూమువరకు వచ్చి ఆగిపోయాము. నాకప్పుడు తెలివొచ్చింది.

'అరె...మీ యిల్లెక్కడో చెప్పనేలేదు చాలదూర మొచ్చేశాము.'

చిరునవ్వుతో సమాధాన మిచ్చింది నా నిర్మల 'మా యిల్లు అదే' అంటూ నారూము చూపించింది.

నిజంగా ఆమె నా సమయంనో ఎంతగాలో అభినందించి నా ప్రేమనంతా వెల్లడించి వుండేవాణ్ణి. కాని, సమయాని కది జనసమూహంతో నిండినరోడ్డై వూరుకుంది. నిర్మలను నెమ్మదిగా యింటి దగ్గర విడచి వచ్చాను.

మర్నాడే యింటికి వుత్తరం వ్రాస్తూ నా వివాహ సమ్మతిని తెలియపరచి, నిర్మల్ని కూడా అందులో వుదహరించాను.

× × ×

ఆ రోజు ఆఫీసుకు పోయేసరికి నాన్నగారు ఆఫీస్ గదిలో కూర్చొని ఆఫీసరుతో మాట్లాడుతున్నారు. నాకు చాల ఆశ్చర్యమైంది. అయినా చూసి చూడనట్టు వెళ్ళి సీట్లో కూర్చుంటూ ఆ ఏడుకొండలవాడ్ని ధ్యానించుకున్నాను.

నే ననుకున్నట్టుగానే ఆఫీసరు దగ్గఱనుండి పిలుపొచ్చింది. నాన్నగారు ఆఫీసరు గదిలో కూర్చోడానికి గల కారణమేమిటనే ప్రశ్నగానే వుండిపోయింది. ఆఫీసరు తనకు తెలుసునని నాన్నగా రెప్పుడూ నాతో చెప్పలేదు. అటువంటి దీరోజు చాల విచిత్రంగా జరిగిపోతూంది. సింహం ఎదుటికి పోయే జింకపిల్ల ఎంత భయ పడుతుందో అంత భయపడ్డాను:

ఉరుములకు మెరుపులకు తట్టుకోవాలిపుడు. కావలసినంత ధైర్యాన్ని కొని తెచ్చుకొని ఏమీ తెలియనివాడిలా లోనికి అడుగుపెట్టి చిన్నప్పటి నాటకాల ఎక్స్పరియన్సుతో ఆశ్చర్యాన్ని ప్రకటించాను.

'ఎప్పుడొచ్చారు...?' అని ప్రశ్నించాను.

'మొన్ననే వచ్చాను.' మాట కొంచెం నటువుగానే వుంది, మొన్ననే వచ్చి నాకు కనిపించకుండా వుండడానికి గల కారణమేమిటో తెలియలేదు. ఏదో పెద్ద ప్రళయాన్నే సృష్టించబోతున్నాడీయన అనుకున్నాను. ఒకందుకు నాకు ధైర్యంగానే వుంది. ఆఫీసరు మాత్రం ప్రసన్న వదనంతో నవ్వుతూ నావైపే చూస్తున్నారు.

'నీవు ఇక్కడుండి చేసే ఘనకార్యమిదే నన్నమాట. నీ వేదో ప్రబుద్ధుడవని, ఎంతో సద్గుణసంపన్నుడవని మీ యమ్మగారు...' ఇంకా పొడిగించి—దీవించబోతున్నారు నాన్నగారు.

'ఉండండి, మరీ గర్జించకండి. ఇప్పుడే చిక్కుచచ్చిపోయాడు.' అన్నారు ఆఫీసరు.

ఏమిటీ వాత్సల్యం? నన్నీయన వెనకేసుకు మాట్లాడుతున్నారు? ఇంతలో మళ్లీ ఆయనే.

'మొత్తంమీద మామంచిపనే చేశావులే. భయపడక

మీరు - మేము బంధువులమే, మొన్న మీ నాన్నగారు మా యింటికొచ్చి నీ గురించిన భోగట్టా అంతా తీశారు. ఆ వరలక్ష్మి లేదూ అంతా చెప్పేసింది.

'ఏమిటీ మీ మాటలు నాకేమీ అర్థం కావడంలేదు.' ఇంకా నాకు భయంగానే వుంది. నే వ్రాసిన వుత్తరం గుర్తుకొచ్చి మరీ భయపడ్డాను.

'అవునులేరా, ఎలా అర్థమౌతుంది? నీ యిష్టంవచ్చినట్టు. నీవే ఎవరి సలహా లేకుండా స్థిరపరచుకొని, ఏదో మా పైన దయకలిగి పెళ్ళిచేసుకోబోతున్నట్టు వుత్తరం వ్రాశావ్ నీ వెంతకైనా తగ్గా వాడివే. నీ నిర్మల మీ ఆఫీసరుగారమ్మాయే...' కొడుకు తనకన్న తెలివి తక్కువ వాడు కాదని కాబోలు బొద్దుమీసాల్లో చిరునవ్వును దాచుకోడానికి ప్రయత్నించారు నాన్నగారు.

తర్వాత మాటలు నాకు వినిపించలేదు. ఆసంతోషంలో ఎగిరి గంతేసేవుంటాను. నాకిపుడు గుర్తులేదు. అవునుమరి, ఆ ఆనందంలో ఏంచేసినా గుర్తుండదు.

'మొత్తం మీద నాకు తగిన అల్లుడనే దొరికావులే.' ఆఫీసరు మాటలకు అక్కడ ఆ చోద్యాన్ని చూస్తున్న అందరితో పాటు నేను కూడా శృతికలిపి నవ్వేసి. బాగుండదని సిగ్గు పడిపోయాను.

ఇంతకూ 'నా నిర్మల'ని నా దగ్గరకు చేర్చిన 'వరలక్ష్మి'ని ఏనాటికీ మరచిపోలేను. ఈ కథ చదివి నా నిర్మల ఏమంటుందో? (సమాప్తం)

(18వ పేజీ తరువాయి)

అధ్యక్షుడి ఎన్నిక ఓటుకు వచ్చేసరికి గఫ్బార్‌కు తన వోటని చెయ్యిపైకెత్తిన వ్యక్తి ఒక్కడే ఒక్కడు ఉమదలీ అయినాడు! ఎవ్వరూ చేతినెత్తక పోవటం గమనించి ఉమదలీ కూడా తన చేతినిదించి తృటిలో జేబులోకి పోనిచ్చాడు.

అంతా వెళ్ళిపొయ్యాక గఫ్బార్ ఒక్కడే, అధ్యక్షు వేదికకు వెనుక కూర్చొని వుండటం చూచి, ఉమదలీ, అక్కడికెళ్ళి, 'మరి నా ఉద్యోగం మాట ఏమైనట్టు' అని గఫ్బార్ చెవిలో ఊదాడు.

అడిగాడే కాని, ఈ సమయంలో అడగటం నిష్ఫలమన్న ఆలోచన తట్టి ఉమదలీ వెంటనే కప్పలా కూలిపోయాడు.

ఆ తరువాత ఇంటికి వెళ్ళి పడక కుర్చీలో చేరగిలబడి ఏదో తనలోతాను ఆలోచించుకుంటున్నాడు ఉమదలీ. నిరాశ అతన్ని చుట్టముట్టినట్టైంది. ప్రక్కనే నిల్చొని వున్న భార్యవంక కూడా చూడలేక పొయ్యాడు.

రగీమ్, ఇంటికి తిరిగి రావటంతోటే అబ్బాయిని దగ్గరకు పిల్చుకున్నాడు.

'అబ్బాయీ నువ్వన్నది నిజం. నేనే తొందర పడ్డట్టున్నాను. ఆ పిల్ల నీకు తగినది కాదురా నాయనా... మన ఇంట్లో అడుగుపెట్ట దగ్గది కాదు... ఇహ మరిచిపో ఆ ప్రసక్తి...' అన్నాడు నీరవుతూ ఉమదలీ.

'ఏం నాన్నగారూ, అధ్యక్షుడి ఎన్నికల్లో మీరొక్కరే గఫ్బార్‌ను సమర్థించటం అది మీకు బాధనిపించిందా?' అనడిగాడు రగీమ్ తండ్రిని. అతను తండ్రి మాటలకు ఆశ్చర్యపోక పోవటమే ఒక అబ్బురంగావుంది.

ఉమదలీ కొడుకుమాట వినిపించుకోనట్టు నటిస్తూ కోపంగా ఇట్లా అన్నాడు:

'అందుకు నాకెందుకు నొప్పి, ఓట్లురాలేదని మొత్తుకోవలసినవాడు గఫ్బార్. నువ్వు ఆ పిల్లను కట్టుకొని నానా అగచాట్లు పడటం నాకిష్టంలేదు. ఆ పిల్ల మనకు తగిన సంబంధమని నేను ఎట్లా తప్పటడుగు వేశానో, అసలు ఏం మునిగిందో నాకు అర్థంకావటం లేదు... నా కళ్ళు కట్టినట్టున్నాడు దేవుడు అప్పుడు' అని తల బాదుకున్నాడు.

రగీమ్‌కు ఎందుకో పట్టరానంత కోపం, విసుగు వచ్చింది. ఏమైనాసరే అన్నట్టు తండ్రితో ఇట్లా ఖండితంగా చెప్పాడు:

'ఇప్పుడు వగచి లాభం లేదు. ఇప్పుడు నేను గుల్సానమ్‌ను చేసుకోనంటే ఈ ఊళ్లో మళ్లీ మనం తల ఎత్తుకుని తిరగలేము. అంతేకాదు మన సంగతి ఎట్లా వున్నా అమాయకురాలైన ఆ పిల్ల మనస్సును నొప్పించిన వాళ్ళమవుతాము.'

ఉమదలి కోపంతో ఏదో పెద్దగా, వెర్రిగా అరవ మొదలు పెట్టాడు. పక్కనే వున్న కొడుక్కు వినపించదా తిన్నగా చెబితే? అగ్గిలా మండిపోతున్నాడు ఉమదలి.

'పో! నువ్వే ఆ గఫ్బార్ కూతుర్ని చేసుకున్నావో, నన్ను ఇంక మళ్ళీ ఈ జన్మలో నాన్నా అని పిలవకు! రగీమ్ అన్న వాడొకడు నా కడుపున పుట్టనే లేదనుకుంటా!ను'

'సరే!' నని రగీమ్ 'మీరు తొందరపడకండి. తొందరపడి లాభంలేదు. మాట జారితే తీసుకోలేము, గుల్సానమ్‌ను నాకు చెయ్యాలని మొదట మీరు అనుకున్నారు. ఆ పిల్లనే చేసుకొని తీరాలని ఇప్పుడు నేను అనుకున్నాను!'

Edited and Published by A. N. Raghavachar, No, 32, Krisnappa Naick Tank St, Madras-1.
Printed by V. Kuppuswamy Chetty Bharathamatha Press, No 39 Anderson St;, Madras-1.